# M.A.L.D. Govt. Degree & pg College,

## Gadwal – 509125,

## Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

## మన ఊరు_మన చరిత్ర

MY VILLAGE : Neelahali MANDAL : Dharur DISTRICT : Jogulamba Gadwal

## STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED

TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | Revathi | 20033024129715 | BA (HEP) T/m |
| 2. | Vinoda | 20033024129764 | BA (HEP) T/m |
| 3. | K. Rajendra | 20033024405041 | B.com E/m |
| | | | |
| | | | |

V. PEDDA VENKATESH :

SUPERVISOR

Sri. J. Bikya Naik

College Coordinator

Sri. M H Nagabhushanam

The Coordinator

Principal

Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.

PRINCIPAL
MALD Govt. Degree College
GADWAL.

CamScanner

## 1) భౌగోళిక స్థితి ప్రభావం

### a) జలవనరులు:

1) <u>వాగులు</u>: మా ఊరిలో 2 వాగులు కలవు అవి ఒకటి:
1) ఊరికి పడమర దిక్కున పెద్ద వాగు కలదు.
2) ఊరికి పడమర దిక్కున అంటే పెద్ద వాగు పక్కన "పిల్ల వాగు" కలదు.

ఈ వాగులకు పక్కన ఉన్న పొలాలు ఉప్పుటికి పంటలను సాగు చేస్తారు. పెద్ద వాగు కు పిల్ల వాగు చిన్న ఉప వాగుగా చెప్పవచ్చు
మా ఊరిలో వినాయక చవితికి వినాయకుడి నిమజ్జనం పెద్ద వాగులో చేస్తారు
మా పొలాల్లో గ్రామంలో సమీపంలో చెర్లు, కాలువలు లేవు.

2) <u>చెరువులు</u>: నల్లగొండ గ్రామంలో నికి దక్షిణాన ఒక పెద్ద చెరువు కలదు దానికి ఊర చెరువు అని పేరుతో పిలుస్తారు.

3) <u>కుంటలు</u>: గ్రామానికి ఉత్తర దిక్కున 2 కుంటలు వాటి పేరు 1) ఉప్పలమ్మ కుంట 2) మసాన్ కుంట అనే పేర్లతో 2 కుంటలు కలవు. వాటి ద్వారా కూడా పంటలు సాగు చేస్తారు మా గ్రామ మ్మ ఉదేలు
=> తూర్పు దిక్కున ఒకటి కుంట దాని పేరు అనయ పెద్ద కుంట అనే పేరుతో పిలుస్తారు

**బావులు:** మా ఊరిలో లోతుగా తవ్వబడిన బావి కలదు
• అది ఊరి మధ్యన ఉంది కాబట్టి దాని ఊర బావి అనే పేరుతో పిలవడం జరుగుతుంది. అప్పటి కాలం ప్రజలు త్రాగడానికి నీరు కావాలన్నా అంతా ప్రస్తుతం ఉన్న బోరింగ్, కాలువలు, బోరు బావులు లేని సమయంలో ఈ బావి మాత్రమే ప్రజలకు నీటి వసతి కల్పించింది.
=> కాని ఇప్పుడు ప్రస్తుత కాలంలో ఆ బావి పాడు బడిన బావిగా ఇప్పటికి ఉంది. ఎందుకనగా బోరు బావులు ఎక్కువయ్యాయి అనగా

**బోర్ బావులు:** మా ఊరిలో పూర్వపు కాలంలో బావుల ద్వారా మాత్రమే పంటలు, గాని ప్రజలకు, త్రాగు నీటి వ్యవస్థ గాని. పశువులకు గాని వాడే వారు.
=> ప్రస్తుత కాలంలో బావులు పడిపోయి బోర్ బావుల ద్వారా ఎక్కువగా పంటలు పండిస్తారు.
=> 1-2 ఎకరాలకు కలిసి ఒక బోర్ బావి ఉంది అని చెప్పవచ్చు
=> ఒకప్పుడు పంటలు పండించడానికి నీటి వనరులు లేక వేరే ప్రదేశాలకు తరలి వెళ్ళి బ్రతికే వారు కాని భూగర్భ జల వనరులను బోరు బావుల ద్వారా నీటి వనరులను పెంపొందించుకోవడం ద్వారా ప్రస్తుతం పలు గ్రామాల ప్రజలకు మా గ్రామ వ్యవసాయం ఉపాధి కల్పిస్తుంది

# వనరులు:

=> మా గ్రామంలో కొండలు లేవు.

* గుట్టలు: మా గ్రామంలో 3 గుట్టలు కలవు అవి:

1) గ్రామానికి తూర్పున ఒక గుట్ట కలదు దాని పేరు "తిప్ప" అంటారు దానికి ఒక ప్రత్యేకత వుంది ప్రతి సం|| శ్రీరామ నవమి నాడు సీతా, రాముల కళ్యాణం చాలా బాగా చేస్తారు. ఆ గుట్టపై సీతా, రామ, లక్ష్మణుల గుడి కలదు.

2) గ్రామానికి ఉత్తరాన ఒక గుట్ట కలదు దాని పేరు "రవ్వ గట్టు" అని పేరు అప్పటి పూర్వ కాలం నుంచే పిలిచేవారు

3) గ్రామానికి దక్షిణాన ఒక గుట్ట వుంది ఇది గ్రామానికి అతి సమీపంలో కలదు కాబట్టి "ఊర గట్టు" అనే పేరుతో పూర్వ కాలం నుంచే పిలిచే వారు

=> ఆ గుట్టలో నెమలి, కోతి, ఉడుతలు వంటి జంతువులు నివసిస్తాయి.

=> ఈ లాంటి గుట్టల ద్వారా ఎన్నో జంతువులకు ప్రాణ హితంగా ఉన్నాయి.

=> మా ఊరిలో ఇంకా చిన్న చిన్న గుట్టలు కలవు అందు వల్ల మా గ్రామంలో వర్షాలు కూడా బాగా కురుస్తాయి.

⇒ మా గ్రామంలో బంజర భూములు, అడవులు లేవు.

* వ్యవసాయ యోగ్యమైన భూమి: మా గ్రామంలో వ్యవసాయ యోగ్యమైన భూమి. శాతం ఎక్కువ శాతం కలదు

⇒ అంటే భూమి సమతల సారవంతమైన భూమి శాతం ఎక్కువగా ఉంది.

⇒ నల్లరేగడి, ఎర్ర నేలలు, ఇసుక నేలలు, చౌడు భూములు అని 4 రకాల భూములు ఎక్కువగా కనిపిస్తాయి

⇒ నల్లరేగడి, ఎర్ర నేలలు ఎక్కువ శాతం కలవు.

⇒ మా గ్రామంలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతను కలిగి ఉంది.

⇒ మా గ్రామంలో వ్యవసాయం, మరియు వ్యవసాయ సంబంధిత పశువుల పెంపకం, చాలా ఎక్కువగా ఉండేది. ప్రస్తుత కాలం పశువుల పెంపకం, కోళ్ల పెంపకం పై ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నారు.

⇒ గ్రామ ఉమ్మడి భూములు: మా గ్రామంలో గ్రామానికి సంబంధించి ఉమ్మడి భూములు ఏమి లేవు

నివాస ప్రాంతాలు: మా గ్రామంలో సగ భాగం అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే ప్రాంతంలో నివాసం ఉన్నారు. మరి కొద్ది భాగం అప్పటి నివాస ప్రాంతాలను వదిలి. కొత్త ప్రాంతంలో నివాసం ఏర్పాటు చేసుకున్నందు వల్ల కొత్తూర్. అని పిలుస్తారు

## చారిత్రక అంశాలు :

మా గ్రామం పేరు నేలపట్ల. మండలం ధరూర్, జోగులాంబ గద్వాల్ జిల్లా. మా గ్రామం తెలంగాణ రాష్ట్రంలోని ఒక మారుమూల ప్రాంతం మా గ్రామం.

మా గ్రామం 400 సంవత్సరాల క్రింద మా గ్రామం ఏర్పడింది.

అప్పుడు మా గ్రామం పేరు "నేలపల్లి" అని పిలిచేవారు. అయితే అప్పుడు కాలానుగుణంగా నేలపల్లి అనే పేరు "నేలపట్ల"గా మారింది.

అయితే మా గ్రామానికి నేలపట్ల అనే పేరు రావడానికి కారణం. మా గ్రామ ప్రజలు నీరు లేక ఇబ్బందులు పడ్డారు. తాగడానికి కూడా నీరు ఉండేవి కావు. ప్రతి ప్రాంతానికి వెళ్లి దాదాపు 4km / 5km ల దూరం ప్రయాణించి నీరు తెచ్చుకునేవారు. అందువల్ల మా గ్రామానికి (నేలపట్ల) నేలపల్లి అనే పేరు రావడం జరిగింది. అది కాలానుగుణంగా నేలపట్లగా మారింది.

మా గ్రామంలో 3 ఆలయాలు ఉన్నాయి. శ్రీ ఆంజనేయ స్వామి గుడి, శివాలయం, వెంగలాపు తాత గుడి కలవు.

ఆంజనేయ స్వామి, శివాలయం ఇవి రెండు కూడా ఊరు బయట ఉన్నాయి. వెంగలాపు తాత గుడి కూడా ఊరు బయటనే కలదు.

శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మించి దాదాపు 50 సంవత్సరాలు అయింది. మా గ్రామ ప్రజలు నమ్మిన ఆలయం శ్రీ ఆంజనేయ స్వామి గుడి ఎలాంటి కోరికలు కోరుకున్న. అవి తీరుతాయన్న మా గ్రామ ప్రజల నమ్మకం. "శనివారం రోజున మా గ్రామ ప్రజలు ఆంజనేయ స్వామిని పూజిస్తారు" ఆ రోజు ఎలాంటి కోరికలు కోరుకున్న అవి తీరుతాయని మా గ్రామ ప్రజల నమ్మకం. సంవత్సరానికి ఒకసారి మా గ్రామ ప్రజలు ఆంజనేయ స్వామి రాయితోనే భోజనం వండుకొని (ఆ గ్రామ) ప్రజలందరికి పంచుతారు.

శివాలయాన్ని నిర్మించి దాదాపు 5 సంవత్సరాలు అయింది. మా గ్రామ ప్రజలు "శివాలయాన్ని సోమవారం రోజు పూజిస్తారు." అంతమంచి జరుగుతుందని మా గ్రామ ప్రజల నమ్ముతారు. ప్రతి సంవత్సరం కొంతమంది శివుని మాల వేసి ప్రత్యేకమైన పూజలు చేస్తా ఈ పూజలలో భాగంగా కొంతమంది మహామండలం (115 రోజులు), అర్ధమండలం (45 రోజులు) వేసి శివుని భక్తిలో ఉంటారు. (మాల) చక్క పూర్తి చేసి శ్రీశైలానికి వెళ్ళేముందు ఒకరోజు ముందు భోజనాలు పెడతారు. తరువాత రోజు ఊరి ప్రజలు కలిసి వారి ఆశీర్వాదం తీసుకొని వారిని శ్రీశైలానికి పంపుతారు. వీరిని ప్రత్యేకంగా "శివ" అని పిలుస్తారు. ఈ శివలు కొంతమంది కాలి నడకతో శ్రీశైలాన్ని చేరుకుంటారు. తరువాత వాళ్ళు శివుడిని పూజిస్తారు.

శివాలయం మా ఊరికి తూర్పున ఉంటుంది.

ఈ విధంగా మా గ్రామ ప్రజలు శివాలయాన్ని పూజిస్తారు.

బెంగళప్ప తాతను మా గ్రామ ప్రజలు ఇష్టంగా పూజిస్తారు. ఈ బెంగళప్ప తాతను పూజించడం దాదాపు 70 సంవత్సరాలకు పైగా నుంచి పూజిస్తున్నారు. మా గ్రామ ప్రజలు సంవత్సరానికి పైగా నుంచి పూజిస్తున్నారు.

ప్రతి సంవత్సరంలో ఒకసారి బెంగళప్ప తాత (ఉరుసు)ను చేస్తారు. పుష్ప సత్తులు ఉంటే బెంగళప్ప తాత దగ్గరికి వెళితే తగ్గుతాయని ప్రజల నమ్మకం.

మా గ్రామంలో ఎలాంటి శాసనాలు లేవు.

మా గ్రామంలో ఎలాంటి పాటి వస్తువులుగాని, పాత విగ్రహాల అవశేషాలు ఇలాంటివి ఏవి కూడా మా గ్రామంలో లేవు.

మా గ్రామ ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం కాని వ్యవసాయం రాకముందు మా గ్రామ జీవన విధానం. పశుపోషణ బర్రెలను, గొర్రెలను, మేకలను మేపుతారు. దానితో జీవనాన్ని కొనసాగించేవారు. వ్యవసాయం రాక ముందు మా గ్రామ ప్రజలకు తినడానికి కూడా తిండి ఉండేది కాదు. బర్రెలను, ఆవులను మేపి వాటికి గడ్డిని వేస్తూ, పొలాను కోయడానికి ఉపయోగించి వారి జీవనాన్ని కొనసాగించే వారు. ఉదయం 6 గంటలకు వెళ్ళి వ్యవసాయ పనులను చేసుకునేవారు మళ్ళీ తిరిగి సాయంత్రం 6 గంటలకి ఇంటికి వచ్చి ఇంటి పనులను కూడా పూర్తి చేసుకునే వారు. అప్పుడు తినడానికి తిండిలేక ఒక పూట మాత్రమే అన్నం తినేవారు. ఇప్పుడు మా గ్రామ ప్రజలు జొన్న, గోధుమ పంటలను ఎక్కువగా పండిస్తారు.

జొన్న, గోధుమలను దంచుకొని రొట్టెలుగా చేసుకొని తినేవారు.

పర గ్రామాలకు కాలి నడకన దాదాపు 4 km దూరానికి పైగా
- నడిచి కూలికి వెళ్ళేవారు. తాగడానికి కూడా నీళ్ళు లేని సమయంలో
-నీళ్ళ కోసం కూడా కాలినడక పర గ్రామానికి వెళ్ళి తెచ్చుకునేవారు.

కాని వ్యవసాయం వచ్చినప్పటి నుండి విద్యుత్ కూడా వచ్చింది.
కావున తాగడానికి పరగ్రామాలకు వెళ్ళే అవసరం లేకుండా మా గ్రామం
-లోనే నీరు పుష్కలంగ లభిస్తున్నాయి. తినడానికి కూడా లోటు లేకుండా
-కడుపు నిండా మూడు పూటలు అన్నం తింటున్నారు. ఉదయం పొలాని
-కి వెళ్ళి సాయంత్రం ఇంటికి వచ్చి వారి వారి పనులను పూర్తిచేసుకుంటు
-న్నారు పశువులను, గొర్రెలను, మేకలను మేపడానికి పర గ్రామానికి
-వెళ్ళకుండా అందరు కలిసి ఒకే గ్రామంలో ఉంటే ఉన్న చేలలోనే పశువుల
-ను మేపుతున్నారు మా గ్రామంలో పండించు ప్రధాన పంట వరిపంట
-ను పండించడం వల్ల అన్ని జీవజాతులకు, పశువులకు కూడా తినడా
-నికి తిండి లభించడం. వ్యవసాయం చేస్తు, పశుపోషణ కూడా చేస్తు మరికొం
-దరు కూడా ఇతర పనులు కూడా చేస్తున్నారు. ఆటోలు, బట్టలబండ్లు,
ట్రాక్టర్లు నడపడం వంటి పనులు కూడా చేస్తున్నారు. కొంత మంది ఇప్పటికి
పశువుల మీద వాళ్ళ వ్యాపారం చేసుకొని పశువులను పోషించి, పాలను
-పాలకేంద్రానికి పంపిస్తూ ఇప్పటికి అదే విధంగా జీవిస్తున్నారు కొందరికి
-స్తున్నారు. వ్యవసాయానికి రసాయన ఎరువులను నిలిపి వేసి
పంట పొలాలకు సేంద్రియ ఎరువులను వాడడం ఇప్పటికి కొనసాగిస్తు
-న్నారు.

దీనితో పాటు ఇతర పంటలు మిరప, పసుపు, కందులు వంటి పంటలు కూడా పండిస్తున్నారు. దానితో పాటు కొబ్బరి, మామిడి తోటలు, తోటలు కూడా ఉన్నాయి. బంతి పూల తోటలు, కనకాంబరాలు కూడా ఉన్నాయి. మరియు టమాట తోటలు, బెండకాయ, కాకరకాయ మరియు దోసకాయ మొదలైన పంటలు ఉన్నాయి. సాయంకాలం వేళ పిల్లలు, వృద్ధులందరు తోటలకు వెళ్లి, ఆటలు ఆడుకుంటారు, మహిళలు కూడా తోటలకు వెళ్లి తమ సమయాన్ని గడుపుతుంటారు.

మా గ్రామంలో చిన్న చిన్న వ్యాపారాలు ఉన్నాయి. కిరాణం, బట్టలు, మెడికల్ షాప్ వంటి వ్యాపారాలు ఉన్నాయి. బర్రెలను, గొర్రెలను, పశువులను పోషించి వేరే గ్రామాలకు వాటిని అమ్మే వ్యాపారం గాని, అక్కడి నుండి తీసుకు రావడం కాని జరుగుతున్నాయి. మిగిలిన ప్రజలు కూలీ పని చేసుకుంటారు. పొలం లేని వారు అందరు కూలీ పనికి వెళతారు. ఈ విధంగా మా గ్రామ ప్రజలు జీవనాన్ని గడుపుతారు.

మా గ్రామంలో అనేక వృత్తులు ఉన్నాయి. సామాజిక వర్గాలు వారి సహజీవనాలు ఈ విధంగా ఉన్నాయి. చాకలి వారు "బట్టలను ఉతుకుతారు" ఏదైన కార్యక్రమం జరిగినప్పుడు అందరి బట్టలను ఉతుకుతారు. ఇది వారి మొదటి వృత్తి. వారికి కానుకగా బియ్యం నూనె కాని, డబ్బులు ఇవ్వడం లేదా బట్టలు కూడా వారికి పెట్టి పంపిస్తారు.

ఈ విధంగా చాకలి వాళ్లు వారి పనులను చేసుకుంటూ జీవితాన్ని గడుపుతారు.

కుమ్మరి వాళ్ళు:- కుండలు చేస్తారు. బంకమట్టిని తీసుకువచ్చి చక్రంతో కుండలను తయారు చేస్తారు." తయారు చేసిన కుండలను గ్రామాలలో లేదా పట్టణానికి తీసుకువెళ్ళి అమ్ముకుంటారు. ఈ విధంగా వారి జీవనాన్ని కొనసాగించుకుంటారు.

వడ్రంగి వాళ్ళు:- "వ్యవసాయానికి సంబంధించిన నాగలి, గుంటుకలను తయారు చేస్తారు." మరియు ఇవి కాకుండా తలుపులు, కిటికీలను కూడా వీళ్ళే తయారు చేస్తారు. ఈ విధంగా వడ్రంగి వాళ్ళు వారి జీవనాన్ని కొనసాగిస్తారు.

"ఎరుకలి" వారు చాపలు, బుట్టలను అల్లుతారు. ఈ విధంగా వీరు కూడా వారి జీవనాన్ని కొనసాగిస్తారు.

" కంసలి" వారు బంగారాన్ని తయారు చేస్తారు మరియు వెండిని కూడా వారే తయారు చేస్తారు. ఈ విధంగా కంసలివారు వారి జీవనాన్ని కొనసాగిస్తారు.

(తెలుగు వాళ్ళు) "తెలుగోళ్ళు" చేపలను పట్టుకొని అమ్ముకుంటారు. ఈ విధంగా తెలుగోళ్ళు వారి జీవనాన్ని కొనసాగించుకుంటున్నారు.

" కుర్మ" వారు పశువులను మేపడం, వ్యవసాయం చెయ్యడం, గొర్రెలను, మేకలను మేపడం వంటి పనులను చేసుకొని వారి జీవనాన్ని కొనసాగిస్తారు.

ఈ విధంగా వారి వారి పనులను చేసుకుంటు జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

## 3. ఆర్థిక అంతరాలు :-

### 1) ఏ ఏ పంటలు పండించేవాళ్ళు?

మా ఊరు నేలపల్లి మా ఊరిలో ఎక్కువగా పత్తి, వేరుశనగ పండిస్తారు. మా ఊరిలో రకరకాల పంటలు పంటలు పండించేవారు. అవి పత్తి, వేరు శనగ, మొక్కజొన్న, కందులు, మిరప, వరి, మినుము ఇలాంటి రకరకాల పంటలు పండించేవారు.

పురాతన కాలంలో ఆనాటి ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడేవారు. వాళ్లు ఎక్కువగా తినడానికి వేసే పంటలు, రాగులు, మొక్కజొన్న వాటిని ఎక్కువగా పండించేవారు. అప్పుడు ప్రజలు వాటి ఎక్కువగా వారి ఆహారంగా భావించేవారు. కాలం మారుతు వచ్చే కొద్ది వారు ఇంక కొన్ని రకాల పంటలు పండించేవారు. వారు మార్పు చెందేకొద్ది వరి, పత్తి లాంటి పంటలు పండించేవారు. ఇప్పుడు మాత్రం, వరి, మొక్కజొన్న, పత్తి, వేరు శనగ లాంటి పంటలు ఎక్కువగా పండిస్తున్నారు. అప్పుడు పంటలు పండించే పటలం వేరు,

అప్పుడు పెసలు, రాగులు, వరి పంటలు కూడా వేసి పండించేవారు. అప్పుడు కాలంలో తెల్ల జొన్నలు, ఎర్ర జొన్నలు, త్రైదాలు, గోదుమలు లాంటి పంటలు పండించేవారు. ఇప్పుడు మాత్రం ఎలాంటి పంటలు ఏమి లేవు.

iii) ఏ రకమైన వృత్తులు కలిగి వుండేవారు, ఆ వృత్తులు ఇప్పటికి ఉన్నాయా?

మా ఊరిలో రెండు రకాల వృత్తులు మాత్రం ఉండేవి. అవి i) ఎరుకలి ii) కమ్మరి

ఎరుకలి వారు ఎక్కువగా గంపలు, దన తట్టలు, తాళ్ళ బుట్టలు, చీపురు ఇవి అన్ని "ఈత" ఆకు తెచ్చి వాళ్ళు వాటని చేసి ఇవన్నీ తయారు చేసేవారు. ఎరుకలి వాళ్ళ వృత్తి చాలా ఎక్కువగా ఉండేవి.

అప్పుడు కమ్మరి అనే వృత్తి ఉండేది. కమ్మరి అనే వృత్తి ఎక్కువగా ఇనుము సామను తయారు చేసేవారు. అప్పుడు ఇంకా చాలా రకాల వృత్తులల వారు ఉండేవారు. ఈ కమ్మరి వారు, కొడవలి, గొడేలి ఇలాంటి వస్తువులను తయారు చేసేవారు ఇప్పుడు ఇలాంటి వృత్తులు అన్ని పడిపోయాయి. ఇప్పుడు మాత్రం ఎలాంటి వృత్తుల వారు లేరు. అప్పుడు ఈ రెండు వృత్తులు వుండేవి. రాను రాను ఇవి రెండు కూడా పడిపోవడం జరిగింది. ఇప్పుడు అంత మిషన్ తయారు చేసే వాటని వినియోగిస్తున్నారు. ఈ ఇప్పుడు మాత్రం మా ఊరిలో ఎలాంటి వృత్తుల వారు లేరు.

CS CamScanner

## iii) విద్యుత్ సౌకర్యం లేని కాలంలో వ్యవసాయం ఎలా చేసేవారు :-

మా ఊరిలో ఎక్కువగా ప్రజలు వ్యవసాయం చేసుకునేవారు. చాలా మంది ప్రజలు విద్యుత్ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడేవారు. వారు ఎక్కువగా వ్యవసాయం చేసుకునేందుకు బావులను త్రవ్వుకున్నారు. ఆ భావులను చాలా లోతు త్రవ్వుకున్నారు. అప్పుడు ఏ మిషన్‌లు లేవు వారు శ్రమతో కష్టపడి త్రవ్వుకున్నారు. ఆ బావిలో అందులో నీరు అనేవి క్రింది నుంచి ఊరేవి. ఆ భావులు త్రవ్వడానికి చాలా రోజులు పట్టేది. ఆ భావులు త్రవ్వడానికి ఒకరికి ఒకరు సాయం చేసుకునేవారు. ఆ బావిలో నీరు ఊరిన తర్వాత అది నిండక అందులోకి ఒక పైపును వేసేవారు. అంటే విద్యుత్ లేకుండా మోటర్‌ను వారు తయ్యారు చేసుకునేవారు. అంటే ఆ మోటరులో గ్యాస నూనె, లేదా ఇండన్ ఆయిల్ లాంటి నూనెలు పోసి ఆ మోటారుకు ఒక పైపు బిగించి ఆ భావిలోకి వదిలి పెడేవారు. మరొక సైడు ఆ మోటరుకు మరొక పైపు బిగించి దాని అప్పుడు గిర్రా గిర్రా తిప్పేవారు. అది అప్పుడు ఆ మోటరు స్టార్టు అయి నీరు బయటికి వచ్చేవి. ఆ వచ్చిన నీళ్ళను కాల్వలగా చేసుకొని ఆ నీటిని వృథా చేకుండా పంట పొలాలకు నీరు పెట్టేవారు. ఇలాంటి పరిస్థితులలో వ్యవసాయము చేసి పంటలు పండించేవారు.

iv) పాడి పంటలు, గొర్రెలు, బర్రెలు, ఆవులు, కోళ్ళ పెంపకం ఎలా ఉండేది?

మా ఊరిలో పాడి పంటలు, గొర్రెలు, బర్రెలు, ఆవులు కోళ్ళ పెంపకం చాలా ఎక్కువగా ఉండేది. మా ఊరిలో ఇంటి ఇంటికి గొర్రెలు, ఆవులు చాలా ఎక్కువగా ఉండేవి. వాటితో పాటు పాడి పంటలు కూడా ఎక్కువగా ఉండేవి. ఇంటికి ఇంటికి బర్రెలు ఉండేవి. అంటే అప్పుడు పాలు ఎక్కువగా ఉండేవి. ఆవులు కూడా ఉండేవి. వాటికి గోవు -తాలుగా పూజించేవారు.

కోళ్ళ పెంపకం కూడా చాలా ఉంది. గ్రామ ప్రజ -లకు ఎక్కువగా గొర్రెలతో ఎక్కువగా లాభం వచ్చేది. ఈ విలా -ంటివి మాత్రం కాకుండా పాడి పంటలు, గొర్రెలు, బర్రెలు, ఆవులు, కోళ్ళ పెంపకం వీటివి కాకుండా రకరకాల వ్యాపా -రలు కూడా ఉండేవి.

v) పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం ఎప్పుడు వచ్చింది (లేదా) ఏర్పడింది:-

మా ఊరిలో ఒక అప్పుడు విద్యుత్ సౌకర్యం అనేది లేదు. పాఠశాలకులు చాలా చీకటిగా ఉండేవి. ఇంధిర గాంధి వచ్చిన తర్వాత పాఠశాలను పరిశీలిస్తే, ఏ పాఠశాలకు ఏమి లేదు ఎలాంటి సౌకర్యం లేదు అని పరిశీలించి చేసి వాటిని ఏర్పచింది.

అప్పుడు పాఠశాలకు విద్యుత్ ఏర్పాటు చేసారు. తర్వాత కొత్త కాలం వచ్చిన తర్వాత ఈ KCR వచ్చిన తర్వాత పాఠశాలను కొత్తగా మార్పించడం జరిగింది. విద్యుత్ మార్చడం, దీనితో పాటు మరి ఒకటి పక్కన కొత్తగా స్కూలను కూడా కట్టించారు. చాలా రకాలుగా విద్యుత్ సౌకర్యం లభించింది. అప్పుడు విద్యుత్ లేని సౌకర్యాలతో పిల్లలు చాలా నష్టపోయారు.

vi) వీధి దీపాలు:=

మా ఊరిలో ఒకప్పుడు వీధి దీపాలు లేవు. దీపాలు లేని సమయంలో ప్రజలు వీధి దీపాలు లేక చాలా అవస్థాగతులు పడ్డారు. ఇప్పుడు మాత్రం ఒక వీధికి 4-6 చొప్పున వీధి దీపాలు ఉన్నవి.

vii) పాఠశాల, విద్యుత్ సౌకర్యం వచ్చిన తొలినాళ్ళలో కలిగిన పరిణామాలు, ప్రస్తుత స్థితి గతులు:=

పాఠశాల, విద్యుత్ సౌకర్యం వచ్చినపుడు చాలా సంతోష పడ్డారు గ్రామ ప్రజలు. అంతకు ముందు గ్రామ ప్రజలు చాలా పరిణామాలు ఎదుర్కొన్నారు. పాఠశాల, విద్యుత్ సౌకర్య వచ్చిన తొలినాళ్ళలో కలిగిన చాపరిణామాలు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం మాత్రం పాఠశాలలు, విద్యుత్ సౌకర్యం లాంటివి స్థిగతులు చాలా బాగున్నవి. ఈ పాఠశాల విద్యుత్ సౌకర్యం అనేది శాశ్వతంగా ఉండే విధంగా కూడు కున్న వని.

## ix) గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు, ఉత్సవాలు

మా గ్రామంలో ప్రత్యేక పండుగలు ఉర్సు అనే పండుగను ప్రత్యేకంగా జరుపుకుంటారు. ఆర్థిక ఈ పండుగలు ఆర్థికంగా అంటే డబ్బుతో కూడుకున్నవి. ఉర్సు అనే పండుగను చాలా సాంప్రదాయాలతో కూడుకున్న పండుగ. ఈ పండుగ అప్పటి కాలం నుంచి కొన్ని సాగుతూ వచ్చింది.

ఉత్సవాలు అంటే ప్రజలు ప్రత్యేకంగా జరుపుకునే పండుగ ఆర్థిక ఈ పండుగలు ఆర్థికంగా కూడుకున్నవి. ప్రజలు ప్రత్యేక సందర్భాని పురస్కరించుకొని ఉత్సాహంగా, ఆనందంగా ప్రజలు అంటే గ్రామ ప్రజలు ఉత్సవాలు జరుపుకుంటారు మా ఊరిలో శ్రీ రామ నవమి అనే ఉత్సవాలు జరుపుకుంటారు.

పండుగలను, ఉత్సవాలను చాలా రకాలుగా జరుపుకుంటారు. దుర్గమ్మ ఉత్సవం అన్న అంటే ప్రతి దసరా పండుగ రోజున దుర్గమ్మ ఉత్సవం జరుగుతుంది. లక్ష్మీ పండుగ అనే రకరకాల పండుగలు జరుగుతాయి. గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు చాలా వరకు ఉన్నాయి.

xi) గ్రామీణ పారిశుభ్ర వ్యవస్థ అప్పుడు, ఇప్పుడు:

గ్రామీణ పారిశుభ్ర వ్యవస్థ అప్పుడు పరిశుభ్రంగా లేదు. గ్రామీణ పారిశుభ్ర వ్యవస్థ అప్పుడు గ్రామీణ ప్రాంతంలో రోడ్లు లేవు. మురుగు కాలువలు లేవు. • వీధి దీపాలు లేవు రోడ్లు లేవు, నీటి వసతి చాలా తక్కువగా ఉండేది. నీటి వసతి పారిశుభ్ర వ్యవస్థలో చాలా ఇబ్బందికరంగా ఉండేది.

ఇప్పుడు మాత్రం అన్ని వసతులు గలవు. 2001 సం॥ నుంచి అన్ని వసతులు గలవు. అంటే రోడ్ల నిర్మాణం ఆర్థిక పరంగా కూడుకున్నవి. వీధి దీపాలు నిర్మించారు. అదే విధంగా పారిశుభ్ర వ్యవస్థలో మురుగు కాలువలను కూడా ఏర్పాటు చేశారు. రోడ్లు వీధివీధికి రోడ్ల నిర్మాణం కూడా ఏర్పాటు చేశారు. ఒకప్పుడు ఎలాంటి నిర్మాణం లేదు. ఒకప్పుడు ఊరు అపరిశుభ్రంగా ఉండేది. ఇప్పుడు మాత్రం ఊరు పరిశుభ్రంగా ఉంది. అన్ని వసతులు కల్పించారు గ్రామ ప్రజలు, పెద్దలు, ఒకప్పుడు గ్రామ ప్రజలకు ఎలాంటి వసతులు కల్గించే వారు కాదు. ఒకప్పుడు పన్ను కూడా వారికి లేదు కాదు. ఇప్పుడు మాత్రం అలాంటి పరిస్థితి ఇప్పుడు మాత్రం అలాంటి పరిస్థితి లేదు. ఇప్పుడు మాత్రం ఆర్థిక అంశాలలో గ్రామీణ పారిశుభ్ర వ్యవస్థ చాలా బాగుంది.

## xii) ఒకప్పటి జీవన గతులు ఇప్పటి స్థితి గతుల మధ్య తేడాలు :-

మా గ్రామంలో ఒకప్పటి జీవన గతులు ఇప్పటి స్థితి గతుల మధ్య చాలా తేడాలు ఉన్నాయి. ఒకప్పుడు జీవన గతులు చాలా సరిగ్గా లేకపోయేవి కాదు. ఒకప్పుడు జీవన గతులు ప్రజలకు తిన్నడానికి తిండి కూడా దొరికేది కాదు. అప్పుడు ప్రజలు ఎక్కువగా జొన్న అంబలి అనేది కూడా ఎక్కువగా దంచుకొని తినేవారు. అప్పుడు జీవన పరిస్థితి చాలా దారుణంగా ఉండేది.

ఇప్పటి స్థితి గతులు చాలా తేడాలు ఉన్నాయి. అప్పుడు ఉన్న పరిస్థితి ఇప్పుడు మాత్రం లేదు. ఆర్థికంగా అప్పుడు ఎక్కువగా డబ్బు దొరికేది కాదు. ఆర్థిక అంశాల జీవన గతులలో ఇప్పుడు వరి పండించుకొని ఆహారం పండించుకుని తినేవారు. ఒకప్పటి జీవన గతులు ఇప్పటి స్థితి గతుల మధ్య చాలా తేడా ఉండేది.

## xiii) వివిధ వృత్తుల మధ్య సమన్వయం :-

నేడు కులాలలో సంబంధం లేకుండా ప్రజలు తమ కిష్టమైన వృత్తులను ఈ ఎంచుకుంటారు. వివిధ వృత్తుల మధ్య సమన్వయం చాలా ఉండేది. అంటే వ్యవసాయం వ్యవసాయదారుడు, సమాజంలోని ప్రజలు, జీవన భృతి కొరకు చేపట్టే పనులకే వృత్తుల సమన్వయం

ఆర్థిక అంశాలుగా వివిధ వృత్తం సమన్వయం చాలా అవసరం. వివిధ వృత్తుల మధ్య సమన్వయం చాలా లేదా ఉంది. వివిధ వృత్తుల మధ్య వివిధ రకాలైన సమన్వయం ఉంటుంది.

## 4. సామాజిక అంశాలు :-

### 1) గ్రామంలో కులాల మధ్య మతాల మధ్య ఉండే అనుబంధాలు:-

గ్రామంలో కులాల మధ్య మతాల మధ్య అన్యోన్యమైన అనుబంధాలు ఉండేవి కులం అనేది సమాజంలో చాలా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అప్పటి కాలం ప్రజలు కులం, మతంపైన చాలా గౌరవం, ఉండేది. కులం అనేది సమాజంలో ఏ వ్యక్తినైనా తేలికగా గుర్తించడానికి ఆర్యులు ఆనాటి కాలం ప్రజలు అంటే ఆర్యులు అనే కులం ఉండేది. ఈ ఆర్యులు రూపొందించిన ఒక వ్యవస్థ తమలో తాము వివాహాలు చేసుకుంటూ, ఒక విధమైన జీవన సరళిని కొనసాగిస్తూ వచ్చిన సామాజిక వర్గాలకు కులాలు అని పేరు. వృత్తి, ఆచారాలు, సామాజిక స్థాయి వంటి అనేక అంశాలు కులాల్లో పరంపరాగతంగా కొనసాగేవి. అప్పుడున్న కాలం ప్రజలకు కులం, మతం పట్ల ఎలాంటి వివాదాలు ఏర్పడలేదు. ఇప్పుడు మాత్రం మా కులం గొప్పది, మా మతం గొప్పది అనే విషయాలపైన ఎక్కువగా చర్చలు జరగడం, గొడవలు, అక్కడక్కడా జరుగుతూనే ఉన్నాయి.

మన భారత దేశంలో సమాజంలో ఒక కులం లేదా మతం మనుషులు మరొక కులం వారి కంటే ఎక్కువ తక్కువ అని అనుకోవడం వల్ల మనుష్యులందరు సమానులు కాదనుకోవడం వల్ల అంటరానితనాన్ని పాటించడం గతంలో జరిగింది ప్రస్తుతం ప్రభుత్వ కులాంతర మతాంతర వివాహాలకు చేసుకునేవారు.

కులాల మధ్య మతాల మధ్య అనేక సంబంధాలు ఏర్పడేవి. కులాల మతాలుగా విడిపోయేవారు. ఒక్కరి మతం గురించి ఒక్కరు తెలుసుకునేవారు. కులాల గురించి తప్పుగా మాట్లాడే-వారు. చాలా కులాలుగా విడిపోయేవారు. 1950 సం॥ కాలంలో మధ్య కాలంలో అప్పుడున్న ప్రజలకు కులం, మతం అంటే ఏమి తెలియదు. వారు ఏలాంటి తిన-కుండ పని చేసుకుంటూ బ్రతికేవారు. గ్రామంలో కులాల మధ్య మతాల మధ్య అనేక సంబంధాలు, అనుబంధాలు ఉండేవి.

ii) వివిధ సామాజిక వర్గాల మధ్య పలకరింపులు ఆప్యా-యతలు:-

గ్రామంలో వర్గాల మధ్య పలకరింపులు చాలా ఆప్యాయతంగా ఉండేవి. సామాజిక వర్గాల మధ్యల మధ్య కూడాలా ఉండేవి. సంపద, ఆదాయం, జాతి, విద్య, జాతి, లింగ వృత్తి, సామాజిక స్థితి, లేదా ఉత్పన్నమైన శక్తి వంటి సామాజిక ఆర్థిక అంశాల ఆధారంగా వర్గాల మధ్య పలకరింపు-లు ఉండేవి. అలాకాకుండా, బంధుత్వం, వంశంతరగ, లేదా కులం లేదా నమ్మకం ఆధారంగా కూడా సామాజిక వర్గాల మధ్య పలకరింపులు ఏర్పడుతాయి. అప్పుడున్న పరిస్థితి-ని ఇలా చూస్తే ఒకరి పట్ల పలుకున్న ఒకరు మాట్లాడు వారు ఎలాంటి గొడవలు లేకుండా కులాల మధ్య మతాల మధ్య పలకరింపులు, ఆప్యాయతలు పెరుగు

పెరుగుతూ వచ్చాయి.

సాంఘిక స్తరీకరణ మొదటగా వేటగాళ్లు, గిరిజనులు మరియు లేదా వ్యవసాయం మరియు పెద్ద ఎత్తున సాయుధీకరణగా పెద్ద ఎత్తున చేసేవారు. మార్పిడి సాధనలతో ప్రారంభమైందా అనేది సామాజిక శాస్త్రలుగా చర్చనీయాంశంగా మిగిలిపోయింది. సాంఘిక స్తరీకరణ యొక్క సిద్ధాంతాలను నిర్ణయించడం అనేది వ్యక్తుల మధ్య స్థితి యొక్క అసమానతలు నుండి పుడుతుంది. కాబట్టి సామాజిక అసమానత స్థాయి ఒక వ్యక్తి యొక్క సామాజిక స్థాయిని నిర్ణయిస్తుంది. సాధారణంగా, సమాజం యొక్క సామాజిక సంక్లిష్టత ఎంత ఎక్కువగా ఉంటే, సామాజిక భేదం ద్వారా సామాజిక స్తరీకరణ అంత ఎక్కువగా ఉంటుంది.

గ్రామంలో సామాజిక వర్గాల మధ్య ఇలాంటి అభిప్రాయాలు ఏర్పడుతాయి. మనం ఏవో ఇంటికి వెళ్లిన వాళ్లు మనకు సామాజిక పరంగా అనే సంప్రదాయాలు వాళ్ల ఆచారంగా వర్గాల మధ్య ఎలాంటి బంధం లేకుండా సంప్రదాయాలు చేసేవారు. గ్రామ ప్రజల మధ్య అనేక పలకరింపులు అభిప్రాయాలు ఉండేవి. ఆనాటి గ్రామ ప్రజలు వాటిని సామాజిక పరంగా వారు ఆచారంగా పట్టించుకునేవారు.

## 5. సాంస్కృతిక అంశాలు :-

### 1) గ్రామానికి సంబంధించిన ఆటలు పాటలు, జాతరలు :-

మా ఊరు పేరు నీలవాళ్ళి, మా గ్రామంలో పురాతన కాలంలో ఎలాంటి ఆట పాటలు లేవు. ఎలాంటి ఆటలు ఆడేవారు కాదు. పాటలు కూడా పాడేవారు కాదు. ఊరి గ్రామం గ్రామ ప్రజలు ఎలాంటి ఆట స్థలను ఏర్పాటు చేయలేదు కాని పెద్ద వాలు మాత్రం పాటలు, కోళ్ళ పాటలు, బతుకమ్మ పాటలు పాడుకునేవారు. పండుగ సమయంలో మాత్రం ఆటలు మాత్రమే ఆడేవారు. పురాతన కాలం ఉన్న ప్రజలకు ఆటలు అంటే ఏయిటి కూడా తెలిసేది కాదు. పండుగ సమయంలో కోళాటం, పందెం కోళ్లు పల్లకల కోళ్లు, చేతు రాళ్లు లేపడం, గుండ్రని రాళ్లు లేపడం లాంటివి పండుగ సందర్భాలలో గ్రామ ప్రజలు వారి సంతోషం కోసం గ్రామ ప్రజలు కలిసి గ్రామ పెద్దలతో మాట్లాడి ఇలాంటి ఆటలను నిర్వహించేవారు. కాని ఎలాంటి పాటలు సంగీతాలు, నాట్యాలు, వారు అంటే గ్రామ ప్రజలు మాత్రం ఆడేవారు కాదు. పాటలు పాడేవారు కాదు.

ప్రస్తుతం మాత్రం అని ఆటలు, పాటలు ఆడుతున్నారు. పురాతన కాలంలో ఆట, పాటలు అంటే తెలియక పోయ్యేది. అప్పుడున్న పరిస్థితి అలాంటిది.

## గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు ఉత్సవాలు

మా ఊరిలో ప్రత్యేకమైన పండుగలు జరుపుకుంటారు. మా ఊరిలో ప్రత్యేకమైన పండుగలు దీపావళి, ఉర్సు, ఈ పండుగలు పురాతన కాలం నుంచి కొన్ని సాగుతు వస్తున్నాయి.

**దీపావళి:-**

దీపావళి పండుగ ప్రాచీన కాలం నుంచి కొనసాగు వస్తుంది. దీపావళ్లి పండుగ వాన కాలం, చలి కాలం మధ్య జరుగుతుంది. దీపావళ్లి పండుగ రోజున గ్రామ ప్రజలు పెద్దలకు ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుంది. దీపావళ్లి పండుగ రోజున పిండి వంటలు చేస్తారు. చేసిన తరువాత గౌరి పూజ చేస్తారు. గౌరి పూజకు సంబంధించిన వస్త్రాలు, గౌరమ్మ అనే అమ్మవారి ధరిస్తారు. గౌరి పూజకు కావాలసినవి అన్ని తెచ్చి అంటె బంతి పూలు, గునుగు పూలు రకరకాల పూలు తెచ్చి గౌరమ్మ, గౌరు గావరయ్య అనే గౌరి పూల దండను చేతిలో కుట్టి గౌవరయ్యకు వేసేవారు. గౌరి పూజలో కుటుంబ పెద్దలు అందరు కలిసి గౌరి పూజ పాటలు పాడేవారు. వారు చేసిన పిండి వంటలను గౌరి పూజకు నైవేద్యంగా పెట్టేవారు. తరువాత రాత్రి టపాకయ్యాలను కాల్చడం, చిచ్చుబుడ్డిలను వెల్గి గించడం

తరువాత మరు నాటి రోజున మా ఊరి ప్రక్కన్న తూర్పు ప్రక్కన్న వెంకటాపురం అనే గ్రామం ఉంది. ఆ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము అనే గుడి ఉంది. ఆ ఊరి చుట్టు ప్రకల వారికి మొత్తం పెద్ద

అది పెద్ద జాతర. మరుసటి రోజు అక్కడికి వెళ్ళి ఉత్సవాలు జరుపుకుంటారు. ఆ రోజున వెళ్ళి శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళి వారు మొక్కిన మొక్కుబడులను తీర్చుకోవడం జరుగుతుంది. ఈ పండుగ ప్రతి గ్రామానికి సంబంధించిన గ్రామ ప్రజలు వస్తారు. ఈ జాతర కనీసం 5 రోజుల పాటు జరుగుతుంది. ఈ గుడి దగ్గర ప్రత్యేకంగా రథం (తేరు) అనేది ఉండటం కూడా ఉంటుంది. ఈ ఆచారం పురాతన తన కాలం నుంచి కొనసాగుతూ వస్తుంది.

మరొక పండుగ ఉర్సు ఈ పండుగ మూడు రోజుల పాటు జరుగుతుంది. ఈ పండుగను గ్రామ ప్రజలు అందరు ప్రతి ఒకటై జరుపుకుంటారు. ఇంకా చెప్పాలంటే ఈ పండుగ కూడా పురాతన కాలం నుంచి ఇప్పటి వరకు కూడా జరుగుతుంది. ఉర్సును మొదటి రోజున గంధం అనే పండుగ జరుగుతుంది. గంధం అనే పండుగను రాత్రి "మాలీదు" అనే నైవేద్యంగా పెట్టి చేస్తారు. ఒక తల్లి గుర్రాన్ని తెచ్చి ఊరేగించడం కూడా జరుగుతుంది ఈ గుడి ఊరి బయట తూర్పున దిక్కున ఉంది. మరి ఒకటి ఊరి మధ్యలో గ్రామ పెద్దలు కట్టించడం జరిగింది. మరుసటి రోజున ఆ దర్గ ముందర పొట్టేలను దర్గకు నైవేద్యంగా సమర్పించడం కూడా జరుగుతుంది. అదే రోజున విందులు, వినోదాలు జరుపుకుంటారు. మూడవ రోజున గ్రామ పెద్దలు కలిసి ఆటలు కూడా నిర్వహించారు. అంటే కబడ్డీ, చెతురాళ్లు తిపడం, డ్రామాలు వేయడం, నాట్యాలు ఆడటం కూడా జరుగుతుంది.

అదే రోజున అదే గ్రామంలో పండుగ రోజునే పెద్ద జాతర జరగడం జరుగుతుంది. అదే రోజున కాబడ్డి పోటీలు కూడా పెట్టేవారు ప్రస్తుతం ఈ పండగ సందర్భంగా గెలుపు పొందిన వారికి మొదటి బాయుమతి, రెండవ బహుమతి అని డబ్బులు ఇస్తారు. ఈ పండగ పెద్దల నుంచి అంటే పూరతన కాలం నుంచి పండగను చేస్తారు. మా ఊరిలో దీపావళి పండగ్గ కంటే ఉర్సుకు ఎకువ ప్రాధాన్యతను ఇస్తారు. మా ఊరిలో జరిగే అతి పెద్ద పండుగ ఉర్సు మాత్రమే చేయడం జరుగుతుంది. ఈ పండుగ చలికాలంలో జనవరి నెలలో మాత్రమే ఈ పండుగను చేస్తారు.

నీలవాల్లి గ్రామంలో జరిగే మరి మూడవ పండుగ శ్రీరామ నవమి. అప్పటి కాలంలో ఈ పండగ చాలా చిన్నదిగా జరిగేది. ఎందుకంటే అప్పటి ప్రజలకు ఏమి తెలియదు. అప్పుడున్న ప్రజలు అక్కడికి వెళ్లి శ్రీరామ నవమి అనే పండుగను జరుపుకుంటారు. ఈ శ్రీరామ దేవస్థానము మా ఊరి ప్రక్కన్న దిప్ప అనే గట్టు ఉంది. ఈ గట్టు మాకు తూర్పు దిగున్న చాలా ఎత్తుగా ఉంది. అప్పుడున్న ప్రజలు ఈ దిప్పపైన్న ఎలాంటి గుడ్డి కట్టించలేదు. రాముని పోటో పెట్టి మాత్రమే చేసేవారు. ఊరి ప్రజలు అందరూ నడుచుకుంటూ వెళ్ళేవారు. అక్కడే బూడినాలు ప్రసదం కూడా ఏర్పాటు చేస్తారు. అక్కడికి అందరూ వెళ్లడం జరుగుతుంది. చిన్న, పెద్దలు, ముసల్లవాలు, అందరూ ఈ దిపాను ఎక్కేవారు.

ప్రస్తుతం మాత్రం రాముని, సీత, లక్ష్మని విగ్రహాలు చెక్కించారు. ఆ విగ్రహాలను ఊరు అంతా ఊరేగింపు చేస్తారు పెండాలను తయారు చేస్తారు. ఇప్పుడు దిబ్బ పైన పెద్ద గుడ్డి కూడా కట్టించారు. రాముని, సీత, లక్ష్మని, హను-మంతుడి విగ్రలకు హారతి పళ్లేలను సమర్పించారు గ్రామ-ప్రజలు ఈ దిబ్బ పైనే కాని సం 1000 మంది పైగా ప్రజలు పడుతారు. ఈ పండుగకు చాలా పెద్ద, పెద్ద వాళ్లా వస్తారు. అక్షింతలు వేసి ఈ పండుగ గురించి గ్రామ ప్రజలకు వివ-రించడం జరుగుతుంది. రాముని, సీత పెళ్లితో పాటు, ఇంకొ వేరే జంటను పిలిపించి వాళ్ళకు కూడా అక్షింతలు వేస్తారు ఆ జంటకు పెళ్లిళగా చేయటం జరుగుతుంది.

అప్పటి కాలం ఎలాంటి నీటి వసతులు లేవు. గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ఆ ఎలాంటి ఇబ్బందులు లేవు ఎందుకంటే దిబ్బ పైనే ఒక బోరు వేయ-డం బోరుగు జరిగింది. అక్కడే ఒక కొళ్లను ఆ కుంటే నీరు అగాడ్డనికి ఒక నీటి కొలాను ఏర్పాటు చేసి ఆ నీటి కొళ్ళను మధ్యలో ఒక నంది విగ్రహం పెట్టారు. రాముని, సీత, లక్ష్మని, హనుమంతుని విగ్రహాలకు పెట్టడానికి ఒక గుడ్డి కట్టారు. ఈ దిబ్బ అనేది 5 నుంచి 6 ఎకారాల ఉండటం జరుగుతుంది. మొదట గా ఈ పండుగా మాలదొడ్డి అనే గ్రామం-లా జరుగుతుంది అని తెలిసి మనం కూడ చేయలని ఊరి ప్రజలు ఆలోచించి ఆ దిబ్బ పైనె జరిపించడం జరిగింది.

ఈ గ్రామీణ నాటకం అనే పండుగ అప్పటి నుంచి ఇప్పటి వరకు కొనసాగుతూ వస్తుంది. అప్పటి, ఇప్పటికి చాలా మార్పులు మారడం జరిగింది. ఈ పండుగకు గ్రామ ప్రజలు, పెద్దలు, అందరూ పాల్గొన్నారు.

మా ఊరిలో ఎలాంటి కవి పండితులు లేరు ఎలాంటి పుస్తకాలు గ్రంథాలు రచించలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవ్వరూ లేరు ఇప్పటి వరకు ఎలాంటి పత్రికలు కాని వ్రాయలేదు. రచనలు చేయలేదు. తాళ పత్ర గ్రంథాలు కూడా ఏ పండితుడు చదువ లేకపోయారు రాయడం లేదు. ఎవ్వరు కవులు కూడా లేరు.

iv) అక్షరాస్యత - నిరుద్యోగం :-

మా ఊరిలో అక్షరాస్యత - నిరుద్యోగం అంటే నిరుద్యోగం కంటే అక్షరాస్యత ఎక్కువగా ఉంది.

అక్షరాస్యత అనగా చదవడం, ఏదైనా పద్ధతిలో వ్రాయడం అని పేరు పొందిన నిఘంటువులలో అర్థం వలన ఏర్పడిన సౌలభ్య అవగాహన అందు వలన నిరక్షరాస్యత అనగా చదవడం వ్రాయడం అనే అర్థం

కొందరు పరిశోధకుల ప్రకారం అలా చేస్తే 1950 సం॥లో అక్షరాస్యతను చూస్తే చదువుకున్న వారికి కంటే చదువుకాని వారు ఎక్కువగా ఉండేవారు. అక్షరాస్య అనగా అక్షరాలు పదాల గుర్తింపుగా భావించగా, ఆ తరువాత విస్తృత భావన చదవడం వ్రాయడం, వినడం, మాట్లాడడం, నైపుణ్యాలు పద్ధతిగా మార్పు చెందింది.

మా ఊరిలాగా 100%నికి చూస్తే అక్షరాస్యత 80% ఉండేది. నిరుద్యోగిత 10% అంటే చదువుకున్న వారు చాలా తక్కువగా ఉన్నారు. ప్రాచీన కాలం ప్రజలకు బడి అంటే తెలియక పోయ్యేది అన్నారు. వారి రాత్రి పూట అంటే రాత్రి బళ్లు అని చెప్పేవారు. రాను రాను బడి కట్టించారు. తరువాత ఒకరిని చూసి ఒకరిని పంపించడం జరిగింది. అప్పుడు ఉన్న కంటె ఇప్పుడు నిరుద్యోగిత చాలా ఎక్కువగా ఉంది. 2000 సం॥రం నుంచి చూస్తే 100%నికి 80% చదువుకున్నా వారు ఉన్నారు. ఇప్పుడు స్కూళ్లు, కట్టించారు. నిరుద్యోగం అనగా ఒక వ్యక్తి పని చేయు గలిగి పనిని కాంక్షిస్తున్నప్పటికి అతనికి పని దొరకక పోవడం. ఇంకా వివరంగా చెప్పాలంటే అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో నిరుద్యోగం వనరుల కొరత వల్ల ఏర్పడుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఏర్పడే నిరుద్యోగం శాశ్వతమైంది.

6) తెలంగాణలో ఉద్యమం - పునర్నిర్మాణం

(1) తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రభావం మన ఊరుపై ఉందా?

=> తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ప్రభావం మా గ్రామం పైన కూడా ఎంతో కొంత ఉంది అని చెప్పవచ్చు

=> తెలంగాణ 60 ఉద్యమ ప్రభావం వల్లనే ఉద్యమ సమయంలో స్కూలు బందులు, ట్రాఫిక్ బందులు మొదలైన రకాలు ప్రభావం చూపడం జరిగింది

=> మా గ్రామంలో ఉద్యమ ప్రభావం వల్ల బందుల వల్ల సరైన వైద్య ప్రోత్సహం లేక చాలా మంది అనారోగ్యంతో చాలా బాధ పడ్డారు

=> రాష్ట్ర ఉద్యమ ప్రభావం వల్ల విద్యార్థులు విద్యను చాలా వరకు నష్ట పోయారు

=> ఉద్యమ ప్రభావం వల్ల గ్రామంలో ఉన్న రైతులు పండించిన పంటలకు సరైన ధర లేకుండా రైతులకు చాలా నష్టం వచ్చింది.

=> మా గ్రామాలో ఉన్న విద్యార్థులు తెలంగాణ ఉద్యమ సమయంలో నిరుద్యోగులు తర్వాత ఉద్యోగాలను సాధించ లేక పోయారు

=> మా గ్రామ పెద్దలు మరియు రాజకీయ నాయకులు తమ ఆర్థికంగా, మరియు సమయాన్ని చాలా వరకు కోల్పోవటం జరిగింది.

(ii) ఉంటే అది ఏ రకంగా?

=> తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ప్రభావం మ గ్రామంలో ఉంది అది. విద్య, వైద్య, ఆర్థికంగా, సామాజిక, మరియు సమయం, నిరుద్యోగిత మొదలైన అంశాల ద్వారా ఈ రకాలైన ప్రభావం కనిపిస్తుంది అని చెప్పవచ్చు

=> అదే ఉద్యమం వల్ల సమ్మెలు, బందులు, జరగడం ద్వారా స్కూలు, కాలేజీలు అయిన విద్యా సంస్థలు ఓ. నా. ఎందుకు తెలుస్తున్నాయి

=> అదే వైద్యం విషయంలో చెప్పాలంటే ఆ సమయంలో జరిగిన మార్చ్, ధర్నాలు, బందుల ద్వారా వైద్య సదుపాయాలు సమయ వేళకు సరి కావటం జరిగింది అందు వల్ల రోగులు వైద్య సదుపాయం అందక చాలా మంది మరణించారు.

=> ఇంకా రకంగా చెప్పాలంటే ఆర్థికంగా. అదే గ్రామ పెద్దలు, రాష్ట్రీయ నాయకులు బందులలో పాల్గొనడానికి ఆర్థిక ఖర్చులు ఉన్నాయి గాదా కూడా ఆర్థిక నష్టం కలిగించింది.

=> సామాజిక, నిరుద్యోగిత ఈ రకమైన సామాజిక మైన చాలా నష్టం జరిగింది. బందుల ద్వారా ధర్నాల ద్వారా నిరుద్యోగిత కూడా రాష్ట్ర ఉద్యమ ప్రభావం వల్ల నిరుద్యోగిత పెరిగింది.

CamScanner

(iii) తెలంగాణ వచ్చిన తరువాత మీ ఊర్లో స్పష్టంగా కనిపిస్తున్న మార్పులు

తెలంగాణ వచ్చిన తరువాత మా ఊర్లో స్పష్టంగా కనిపిస్తున్న మార్పులు క్రింది విధంగా ఉన్నాయని చెప్పవచ్చు అవి:

1) మిషన్ భగీరథ
2) స్వచ్ఛ భారత్
3) రోడ్డు సౌకర్యం
4) వీధి దీపాలు
5) హరిత హారం
6) బీమా లు (2) రకాలుగా 1) పంటలకు / వ్యవసాయలకు
2) మనుషులకు
7) రైతు బంధు
8) కళ్యాణ లక్ష్మి పథకం / షాదీ ముబారక్
9) K.C.R కిట్.
10) విద్యార్థులకు భోజన పథకం. మొ॥ అంశాలు.

మా ఊరిలో స్పష్టంగా కనిపిస్తున్న అంశాలు

1) **మిషన్ భగీరథ:** ఈ పథకం ద్వారా ఎవ్వరు ఎంత బాగుపడ్డారో తెలుదు కాని మా గ్రామ ప్రజలు మాత్రం చాలా వరకు మంచిని పొందారు అని అనుకుంటున్నా ఎందుకంటే ఒక బోరు కాడ గ్రామ ప్రజలు అందరు త్రాగు నీరు తెచ్చుకునే వారు. ఇప్పుడు ప్రతి ఇంటి ముందు ఒక త్రాగునీటి వ్యవస్థ ను ఏర్పాటు చేయడం మంచి మార్పుగా చెప్పవచ్చు

2) స్వచ్ఛ భారత్: ఈ పథకం ద్వారా మా గ్రామం చాలా స్వచ్ఛంగా మారింది. మరుగుదొడ్ల నిర్మాణం కూడా ఈ పథకం క్రింద ఇంటికి 12,000 రూ|| ఇచ్చి నిర్మించారు. గ్రామ్య స్వచ్ఛతకు పలు పథకాలు జరిగినవి.

3) రోడ్డు సౌకర్యం: మా గ్రామంలోని రోడ్డు వ్యవస్థ తెలంగాణ రాక ముందు చాలా దారుణంగా ఉండేది కాని ప్రస్తుతం ఒక రకంగా రోడ్డు సౌకర్యం మెరుగు పడింది అని చెప్పవచ్చు

4) వీధి దీపాలు: తెలంగాణ రాష్ట్రం రాక ముందు రోడ్డు పై వీధి దీపాలు లేవు కాని ప్రస్తుతం వీధి దీపాలు కలవు. దాని కూడా మార్పుగా చెప్పవచ్చు

5) హరిత హారం: ఈ పథకం ద్వారా గ్రామం మరియు పట్టణ ప్రాంతంలోని చెట్లను పెంచడం ద్వారా వర్షాలు బాగా కురిసి మా గ్రామంలోని పంటలు పండించు కుంటున్నారు.

6) చెరువులు: చెరువులు 2 రకాలుగా మా గ్రామాలలో కనిపిస్తుంది పంటలకు - మనుషులకు ఉపయోగించు కుంటున్నారు.

7) రైతు బంధు: తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ప్రభుత్వ ఇలాంటి పథకాలు లేవు రాష్ట్రం వచ్చాక రైతుకు ఎకరాకు 6000 రూ|| చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది. దాంతో రైతులు సాగు చేసే పంటకు పెట్టుబడి పెట్టు ఖర్చు పెట్టడానికి ఉపయోగపడుతుంది

8) **కళ్యాణ లక్ష్మి పథకం:** ఈ పథకం మన గ్రామాలలో చాలా మార్పు తీసుకు వచ్చింది. గ్రామ ప్రజలు ఆడపిల్ల పుట్టితే భారం గా భావించేవారు కాని ఇప్పుడు ఈ పథకం ద్వారా కొంత ధైర్యం సంపాదించుకున్నారు

9) **K.C.R. కిట్:** మన గ్రామాలలో ప్రజలు తమ పిల్లలకు పెళ్లి చెయ్యడం ఒక భాగం అయితే ఆమె గర్భిణి ఉన్నప్పటి నుంచి. కాన్పు అయ్యేంత వరకు పెట్టే ఖర్చు చాలా ఎక్కువగా ఉండేది. ఈ కిట్ ద్వారా కొంత ధైర్యం లభించింది.

10) **విద్యార్థులకు భోజన పథకం:**
మన గ్రామంలో విద్యార్థులు చదువు ఆపి పనులకు వెళ్తారు. కాని ఈ భోజన పథకం ద్వారా పిల్లలు పనికి వెళ్ళకుండా స్కూల్ కి వెళ్ళడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర పథకాలు ద్వారా మన గ్రామాలలో పై తెలిపిన మార్పులు రావడం జరుగుతుంది.